# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయలగ వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 10 | 12.09.2025 | శుక్రవారం | పేజీలు : 02




జాతీయ అటవీ అమరవీరుల

## దినోత్సవం

- పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** అటవీ అమరవీరులకు తెలంగాణ సర్కారు అండగా నిలుస్తుందని, అటవీ సంరక్షణలో ఫారెస్ట్ పోలీసులదే కీలక పాత్ర అని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని హైదరాబాద్. లోని బహుదుర్ పుర నెహ్రూ జూ పార్కులో శుక్రవారం నిర్వహించారు. కొండా సురేఖ, ఫారెస్టు అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అటవీ సంపదను దోచుకునే స్మగ్లర్లు, అరాచక ముఠాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించి వీరమరణం పొందిన అటవీ సిబ్బంది త్యాగాలు వృధా కానివ్వమన్నారు. 1984 నుండి ఇప్పటివరకు మన రాష్ట్రంలో 22 మంది తమ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధకరమన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అటవీ భూములను రక్షించడంలో అటవీ సిబ్బంది విశేష కృషి చేస్తున్నారన్నారు. అడవుల రక్షణ, అటవీ సంపద స్మగ్లింగ్ వంటి కార్యకలాపాలను అరికట్టడం కోసం అటవీ శాఖ అధికారులు విశేష కృషి చేస్తున్నామన్నారు. అటవీ సంరక్షణ బలోపేతానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా 2,181 వాహనాలు ఇచ్చామన్నారు. అడవుల్లో గడ్డి భూములు, నీటి వనరులు అభివృద్ధి చేయడం ద్వారా పంటపొలాలు, పశువులపై వన్యప్రాణుల దాడులు అరికట్టగలిగామన్నారు. క్రూరమృగాల దాడిలో బాధితులకు ఇచ్చే పరిహారాన్ని ప్రభుత్వం పెంచిందని మంత్రి తెలిపారు.




పలు జిల్లాల్లో భారీ వర్షం

2 లో

# నిత్యాన్నదానం మొదలయ్యేనా?

- ఏళ్లుగా అసంపూర్తిగా భవన నిర్మాణం..!
- అన్న ప్రసాదాల కోసం భక్తుల నిరీక్షణ!



**జనగామ జిల్లా పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటిగా విరాజుల్లుతుంది. ఇక్కడ ఏటా మహాశివరాత్రి జాతర, కార్తీక మాసోత్సవాలు, బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తుంటారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే కాక నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు దర్శనానికి వస్తుంటారు. అలాగే రాష్ట్రం నలుమూలల నుంచి కూడా భక్తులు వచ్చి స్వామివార్లను దర్శించుకుంటారు. ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న ఈ ఆలయంలో నిత్యాన్నదానం మాత్రం అమలు కావడం లేదు. ఏటా ఆలయానికి దాతలు లక్షల కొద్ది విరాళాలు అందజేస్తున్న.. కొన్నేళ్లుగా భవన నిర్మాణ సముదాయ పనులు కూడా పూర్తికావడం లేదు. దీంతో సదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు అన్న ప్రసాదానికి నోచుకోవడం లేదు.**

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** సోమేశ్వరాలయానికి వివిధ రూపాల్లో ఏటా సుమారు కోటిన్నర వరకు ఆదాయం సమకూరుతోంది. ప్రతి సంవత్సరం ఐదు రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల సమయంలో మహాశివరాత్రి ఒక్కరోజే సుమారు లక్ష మంది భక్తులు దర్శనానికి వస్తారు. నిత్యాన్నదానం పేరిట దేవస్థానం 2013 నుంచి విరాళాలను సేకరిస్తుంది. ఇప్పటివరకు భక్తులు సుమారు రూ.30 నుంచి రూ.40 లక్షల వరకు అందజేసినట్లు తెలుస్తోంది. ఏటా దేవస్థానం కూడా కొంతమేర నిత్యాన్నదానం పేరిట దేవస్థానం ఖాతాలో నిధులను జమ చేస్తుంది. సత్రం భవన నిర్మాణం చేపట్టిన.. గత కొన్నేళ్లుగా అసంపూర్తిగా ఉంది. భవన నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. 2016లో అప్పటి ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ రూ.10 లక్షలు కేటాయించారు. మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి మరో ఐదు లక్షలు అందజేశారు. ఆయా నిధులు చాలకపోవడంతో దాతల నుంచి విరాళాలను సేకరించి అన్నదాన సత్రం నిర్మాణానికి వెచ్చించారు. అయినా పనులు మాత్రం ముందుకు ఇప్పటికీ సజావుగా సాగడం లేదు. సత్రం భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి అధికారులు సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి. నిధులు ఉన్నప్పటికీ శాశ్వత పాలకమండలి సభ్యులు లేకపోవడం కొంత మేర అడ్డంగా మారింది. అసంపూర్తి భవన నిర్మాణ పనులపై పలు శాఖల అధికారులను పాలకుర్తి వాణి ప్రతినిధి వివరణ కోరగా నిధులు ఉన్నంత మేర పనులు చేయించామని సమాధానం ఇచ్చారు. ఇదే విషయంపై ఈవో మోహన్ బాబును వివరణ కోరగా.. విషయాన్ని ఉన్నతాధికారులు, దేవాదాయ ధర్మదాయ శాఖకు తెలియజేశామన్నారు. ఆలయంలో నిత్యానదాన సత్రంలో భోజనం లేకపోవడం తో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.



## జీపీవోలకు సన్మానం

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్ :** రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయంలో జీపీవోలకు గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జీపీవోలుగా నియమితులై బదిలీపై వెళ్తున్న కార్యాలయ సిబ్బంది నసీరుద్దీన్, నర్సింహ, వంశి కృష్ణ, శ్రీనివాస్, జి.దాసు, శ్రీమతి వినోదలను ఆర్డీవో డి.యస్. వెంకన్న శాలువాలతో కప్పి, మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ... నూతన బాధ్యతలు స్వీకరించిన మీరు గ్రామస్థాయిలో రెవెన్యూ సేవలను మరింత విస్తరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పరిపాలన అధికారి శంకరయ్య, డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారి శ్రీనివాసరెడ్డి, నాయబ్ తహశీల్దార్లు వేణు కుమార్, సునంద, సీనియర్ సహాయకులు డి.ఉపేందర్, శ్రీనివాస్, సుష్మ, జూనియర్ సహాయకులు వినోద, వినయ్, స్రుజన్ కుమార్, బంగారి, శ్రీనివాస్, సునీల్, సంతోష్, టైపిస్టు ఎల్లయ్య, రికార్డు అసిస్టెంట్ వి. వెంకటేశ్వర్లు, సువార్త, కార్యాలయ సబార్డినేటర్లు, సారయ్య, అశోక్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.



## కర్ణాటక శాసన మండలిలో
# ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారం

- **హాజరైన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి ప్రతినిధి :** కర్ణాటక శాసన మండలిలో కొత్త సభ్యురాలిగా నామినేట్ అయిన ఎన్ఆర్ఐ ఫోరం వైస్ ప్రెసిడెంట్ ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆరతి కృష్ణ ప్రమాణ స్వీకారంతో కర్ణాటక శాసన మండలిలో కొత్త ఉత్సాహం నెలకొంటుందని, ఆమె నియామకం కాంగ్రెస్ పార్టీకి బలాన్నిచ్చే దిశగా, అలాగే ఎన్ఆర్ఐల తో రాష్ట్రానికి ఉన్న అనుబంధాన్ని మరింతగా బలపరుస్తుందని వారు అన్నారు.

# పలు జిల్లాల్లో భారీ వర్షం



- **రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో 17 సెం.మీ**
- **మరోసారి తడిసి ముద్దయిన భాగ్యనగరం**

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** తెలంగాణలో పలు జిల్లాల్లో గురువారం భారీ వర్షం పడింది. చూస్తుండగానే గంటల్లోనే కుండపోతతో జిల్లాలు అతలాకుతలమయ్యాయి. మెదక్, రంగారెడ్డి, యాదాద్రి జిల్లాలో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. భాగ్యనగరంలోని హయత్ నగర్ చుట్టుపక్కల ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లు చెరువులను తలపించాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. నేడు రేపు వర్షాలు ఉన్నందున అధికారులు, సిబ్బంది సైతం అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**జనగామ మండలం గానుగ్ పహాడ్ గ్రామం (జనగామ-హుస్నాబాద్ హైవే) మెయిన్ రోడ్డు వద్ద తాత్కాలికముగా ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు గురువారం రాత్రి కురిసిన వర్షా నికి కొట్టుకుపోయింది. హుస్నాబాద్, కరీంనగర్ వెళ్ళు ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని జనగామ పోలీసులు సూచిస్తున్నారు.**





## వ్యక్తి కాపాడిన ఎల్కతుర్తి పోలీసులు

ఎల్కతుర్తి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన రామయ్య అనే వ్యక్తి జీలగుల గ్రామ వాగులో చిక్కుకున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. అప్రమత్తమైన ఎల్కతుర్తి ఎస్.ఐ ప్రవీణ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని తాళ్ళ సహాయం వాగులో చిక్కుకున్న వ్యక్తిని క్షేమంగా బయటికి తీసుకొచ్చారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడిగా శ్రీనివాస్

- **అవార్డును అందించిన జిల్లా కలెక్టర్**

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిదిరాల శ్రీనివాస్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును శ్రీనివాస్ కు కలెక్టర్ అందజేశారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ప్రస్తుతం హెడ్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న అతనికి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డ్ రావటం ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## కస్తూరిబా విద్యాలయాలకు చేయూత

**పాలకుర్తి వాణి, జిల్లా ప్రతినిధి :** కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు గత కొన్నేళ్లు గా మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆసరాగా నిలుస్తుంది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంటా రవీందర్ చొరవతో జనగామ జిల్లాలోని 12 విద్యాలయాలకు బిపి మానిటర్, వేయింగ్ మిషన్, డిజిటల్ టెంపరేచర్ యంత్రాలను ఒక్కొక్కటి చొప్పున జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష అందించారు. అలాగే 60 మంది టీచర్స్ కు మెమొంటో లు కూడా అందించామని రవీందర్ తెలిపారు. సంస్థ పనితీరు పట్ల తోపాటు రవీందర్ చొరవపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. బడుల బాగుతో పాటు నిరుపేద విద్యార్థులకు ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.

## 22 నుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు



**పాలకుర్తి వాణి, హన్కకొండ :** ఓరుగల్లు కాకతీయ రాజధాని కాకతీయుల ఆరాధ్య అధిష్ఠావ దేవి సుప్రసిద్ధ పంచాక్షరి దేవాలయము శ్రీ హనుమద్గిరి పద్మాక్షి దేవాలయము లో నాగిళ్ళ వారి వంశపారం పర్య అర్చకత్వంలో వివిధ సంస్థ, ట్రస్టు ప్రతినిధులు, భక్తుల సహసకారంతో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు 2292025 సోమవారం నుండి 4102025 శనివారం వరకు అత్యంతవైభవముగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని దేవాలయ అర్చకులు నాగిళ్ళ శంకర్ శర్మ, వేద పండితులు నాగిళ్ళ షణ్ముఖ పద్మనాభ అవధాని, దేవాలయ అభివృద్ధి కార్యకర్తలు నీలారపు రాజ్ కుమార్, బంగారు సదానందం కలిసి ఆహ్వానించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph :**9866366702**, RNI: TGTEL/25/A2341